# కొత్త అనుభవం



అదో శరత్ కాలపు రాత్రి....

ఊరంతా నిద్దురలో మాటు మణిగిన తర్వాత మౌనిక లేచి నిలబడి మేడ మీద పచార్లు చేయసాగింది. అదో చిన్న పల్లెటూరు కావడంతో ఎవరి మేడ మీద వాళ్ళు నిలబడి చూసినా ఊరంతా కనిపిస్తుంది.

మౌనిక అటువైపునుంచి ఇటువైపుకి, ఇటువైపు నుంచి అటువైపుకి తిరుగుతూ ఏదో ఆలోచిస్తూంది.

ఏ అల్లరి ఊహలు పల్లవించాయోగానీ ఆమె పెదాల మీద మాత్రం ఓ అందమైన చిరునవ్వు కదలాడింది.

అందరికీ చలికాలం రాత్రులు వెచ్చగా దుప్పటి కప్పుకుని హాయిగా, వెచ్చగా కదలకుండా పడుకోవాలనిపిస్తుంది.

మరి అదేం ఖర్మోగానీ మౌనికకి ఆ రోజు మరీ ఎంత సేపటికీ నిద్ర రాలేదు. చలి అంతకంటే అనిపించలేదు.

గాలికి ఆమె ఓణీ జారిపోతున్నా నిర్లక్ష్యంగా సర్దుకుంది. కానీ అది సరిగ్గా ఎద మీద ఉందో, లేక పక్కనే ఉందో ఆమెకి తెలియనంత దీర్ఘాలోచనలో ఉంది.

అప్పుడప్పుడు వీస్తున్న చలిగాలి తెమ్మెరలకి ఆమె ఎదమీద ఓణీ నిలువక జారుతూనే ఉంది. ఆమె ముద్దుగా దాన్ని కసురుతూనే ఉంది.

హాయైన వెన్నెల రేయి – తీయని జాజుల పరిమళాలు...

మెత్తగా పలకరించే నైటీ క్వీన్‌లు మత్తుగా జారే పరవశాలు...

మొత్తంగా తడిపేసే వుంచ సోయగాలు...

నెగళ్ళయిన వెచ్చని కౌగిళ్ళు...

మత్తుగా పడుకున్న అక్కా బావల జంటని చూసినప్పటి నుంచి ఏదేదో అవుతోంది మౌనికకి.

అక్కా, బావల గది కిటికీకేసి చూసింది. అది అప్పుడే మెల్లగా మూసుకుంది.

అక్కా బావలకి పెళ్ళయినప్పటి నుంచీ చూస్తోంది తను. ఎప్పుడూ పూర్తిగా వెన్నెలని, చల్లని సన్నని సమీరాల్ని, మత్తుగా నైట్ క్వీన్ పరిమళాన్ని, మెత్తగా జాజుల సుగంధాల్ని పూర్తిగా లోపలికి ఆహ్వానించి, అక్కని ఈ లోపు వీటన్నింటితో సహా అర ముద్దులు, సుతి మెత్తని కౌగిళ్ళలో ముంచి ఒంట్లో నుంచి ఆవిర్లే వచ్చేటట్టు చేస్తాడు బావ.

మత్తయిన మాటలతో, హాయైన ఊసులతో హాయిగా పరవశించిన అక్క, మెల్లమెల్లగా బావని ఒళ్ళు తెలియని తమకంతో, ఆవేశంతో ముద్దుల వర్షం కురిపించి మైమరిపింపజేస్తున్నప్పుడు అప్పుడు సరీగ్గా అప్పుడు కిటికీ తలుపులు మూసి వేస్తాడు బావ.

అక్క తనతో ఎప్పుడో చెప్పినట్టు గుర్తు మీ బావకి వెన్నెల్లో తడవడం అంటే చాలా ఇష్టం. అందుకే పడక గదిలోకి ఎప్పుడు వెన్నెల కిరణాలు ధారాళంగా లోపలికి వచ్చేలా చూసుకుని మరీ మురిసిపోతూ ఉంటాడు. దానికి తోడు ఎప్పుడు విరజాజులు నా తలలో ఉండవలసిందే. అది చాలవన్నట్లు ఎదురుగా జాజిపూల మొక్కలు, నైట్ క్వీన్‌లు ఎప్పుడూ తన పడకగదికి ఎదురుగా ఉండవలసిందే. లేకపోతే ఆయనకి నిద్ర రాదు అంటూ తన మొగుడి మురిపాల గురించి చెప్పి తెగ మురిసిపోతుంది.

అప&పటి నుంచి మరీ కోరిక రేగుతోంది తనలో. తను కూడా అలాంటి అందగాడైన, సరసుడైన మగాడ్ని చూసుకోవాలనుకుంది. ఎలాగూ ఇంట్లో తనకి సంబంధాలు వెతుకుతున్నారు. అక్క పెళ్ళయి ఆరేళ్ళు అవుతోంది. ఇంత వరకు ఒక్క క్షణం కాదు, అర క్షణమైనా బావ ఆమెని వదిలిపెడితే ఒట్టు.

పెళ్ళయ్యాక అక్క కొంచెం ఒళ్ళు చేసింది. కొద్దిగా పుష్టిగా ఉంటుంది. తప్పితే అ,తకు మించి ఏ మార్పూ లేదామెలో. ఎంత సంతోషంగా, ఎంతో అన్యోన్యంగా ఉంటారు వాళ్ళిద్దరూ.

పిల్లల గురించి ఎవరైనా అడిగితే మా పెళ్ళయి ఆరేళ్ళే... నాకైతే ఐదు ఆరు నెలలా ఉంది, అంటూ బొలెడు ఆశ్చర్యపోతాడు బావ. అక్క చెప్పింది ఎప్పుడో అప్పుడే పిల్లలైతే నీ ప్రేమంతా పిల్లల మీదే ఉంటుంది. అప్పుడే నీ ప్రేమ నాకేం మిగులుతుంది. మహా అయితే, ఇస్తే, గిస్తే కొద్దీ గొప్ప వాటా ఇస్తావు అంతేగా? అందుకే నాకొద్దు బాబూ పిల్లలు... అయినా ప్రతీ రాత్రి, ప్రతీ క్షణం నీకు నేను పసివాడిని. నేనుండగా నీకు పిల్లలెందుకు పిల్లా?

సూర్యదేవర రామ్మోహనరావు

అంటుంటాడని.

అంతగా అక్కని ప్రేమించే బావని చూసి అక్క అదృష్టానికి ఈర్ష్య కలిగింది మౌనికకి.

తన వయసు పొగరు అణిగేలా కనీసం అన్ని విశేషణాలు లేకపోయినా, రసికుడైన అందగాడి చేతిలో పడాలి తను. అతగాడు బావగారి కంటే నాలుగాకులు ఎక్కువే చదివుండాలి.

ఒకవేళ అతనలా లేకపోతే తను మార్చుకుంటుంది. అయినా రతిదేవి అందం, సత్యభామ జాణతనం కొంచెం అమాయకకత్వం, ఇంకొంచెం అపురూపమైన కొంతెతనం కాస్త పొగరు, కొంచెం వగరు కలిస్తే మౌనిక. వీటి ముందు వాడెంతటి వాడైనా నా ఒడి చేరక ఆగగలడా, మీరజాలగలడా నా యానతి' అనుకుని తనలో తానే తెగ మురిసిపోయింది.

అంతలో 'ఏమిటే పిల్లా! ఇంకా నిద్ర రాలేదా? అలా కాలుగాలిన పిల్లిలా తిరుగుతూనే ఉన్నావు' మౌనికతో నానమ్మ అంది.

అబ్బా! అన్నీ ఈవిడకే కావాలి 'నీకెందుకే నానమ్మా! కుదురుగా పడుకోక... అన్నీ ఆరాలు నీకే కావాలి' విసుక్కుంది మౌనిక. అసలే మనసు ఏదో ఆలోచనలో పడి చిరాగ్గా ఉంటే ఈవిడ గోలొకటి అనుకుంటూ.

"నాకు అర్థం అయ్యిందే పిల్లా! నీ బాధేంటో..." తెరలు తెరలుగా నవ్వుతూ అందా ముసలమ్మ. ఏళ్ళ తరబడి అనుభవంతో తన కాలంలో మూడు తరాలను చూసిందామె. మరి ఆ పాటి జ్ఞానం ఉండదా...'

"ఆహాఁ... సంతోషించాంగానీ, కదలక, మెదలక పడుకోవే నానమ్మా! లేదంటే పీక పిసికేసా&తను" ఏవో అందమైన కలల్ని కంటున్న తనని ప్రతిసారీ ఏవో ప్రశ్నలేసి చంపేస్తుందిఅన్న ఫీలింగ్ మనసులోకి రాగా అందామె వ్యంగ్యంగా.

"బాగా చలిగా ఉంది. నేను ఇంట్లోకి వెళ్ళి పడుకుంటానుగానీ, నువ్వు వచ్చేయ్ త్వరగా. మంచు ఎక్కువవుతుంది. తడిస్తే జలుబు, జ్వరాలూను..." లేచి చాప, దిండూ తీసుకుని ఇంట్లోకెళ్తూ మనవరాల్ని హెచ్చరించిందామె.

'హుఁ... జలుబూ, జ్వరం... ఈ మదన జ్వరానికే జ్వరం వచ్చినంత వేడిగా ఉంది... ఒళ్ళు కాలిపోతుంటే ఈ చలిలో కూడా ఇక వాటికి అవకాశం ఎక్కడే పిచ్చి నానమ్మా...' అనుకుని వచ్చి తన చాప, దాని మీద పరుచుకున్న పరుపు మీద బోర్లా పడుకుంది.

ఆ తాకిడికి మెత్తని గుండెలు ఒత్తుకు నలిగాయి. అంతలో ఏదో అలికిడి వినిపించింది. ప్రక్క మేడ మీద నుంచి అటువైపు చూసింది.

అతను బైటకు వచ్చి మంచినీళ్ళ గ్లాసు తీసుకుని నీళ్ళు తాగి మళ్ళీ పెడుతుండగా అది చప్పుడయింది కింద పడడంతో. అతని వైపు తదేకంగా చూసిందామె. పూర్తిగా అటువైపు తిరిగి, ఆమె మోకాళ్ళ దాకా పైకి లేచిన పరికిణీగానీ, ఎద మీద నుంచి జారిన పయ్యెద గానీ, అప్రయత్నంగా తన నుండి వెలువడిన వేడి నిట్టూర్పులుగానీ, గమనించకుండా అతన్నే చూస్తోంది.

నానమ్మ చెప్పింది పక్క ఇంటి మేడ మీద వున్న గదిలో ఒక అబ్బాయి హేమంత్ అని కొత్తగా వచ్చేశాడని, ఆ అబ్బాయి నవ మన్మథుతడే అని ఏదో సందర్భంలో బహుశా హేమంతే అయ్యుంటాడు. అటువైపు తిరిగి అతడ్ని చూడడానికి ప్రయత్నించింది.

మౌనిక, వాళ్ళ మేడ మీద నుంచి పక్కింటి మేడ మీదకి వెళ్ళటానికి దారి రాజమార్గంలా ఉంది. రెండు ఇండ్ల గోడలు బాగా అనుకుని ఉంటాయి. పైగా పిట్టగోడ కట్టినా దానికి అమర్చిన ఊచల్లాంటి చెక్క నిర్మాణాల సందుల్లోంచి అవతలి మేడ మీద వాళ్ళు ఏం చేస్తున్నారో బాగానే కనిపిస్తుంది.

అక్కడి నుంచి చాటుగా అతన్ని అప్పుడప్పుడు గమనిస్తూనే ఉంటుంది ఆమె. ఎప్పుడూ బయట కనిపించినట్టే ఉండడు. ఎప్పుడు డ్యూటీకి వెళ్తాడో, ఎప్పుడొస్తాడో, ఏం తింటాడో ఎవరికీ తెలియనంత గుట్టుగా ఉంటాడు. ఎప్పుడూ అటే తిరిగి పడుకోవడంతో అతని ముఖం కనిపించలేదు ఆమెకి.

వెనక నుండి బలిష్టమైన కండలు, నీటుగా ఒత్తుగా ఉన్న క్రాఫ్, చక్కటి శరీర ఛాయ, వెన్నెలలో ప్రకాశవంతంగా కనిపిస్తుంది. అంతలో అతను నిద్రలోనే ఇటు తిరగాడు. అతన్ని చూడగలిగే అవకాశం లభించిందని సంబరపడుతూ ఉద్విగ్నంగా లేచి కూర్చుంది, అతన్ని అతని ముఖాన్ని దగ్గర్నుంచి చూడటానికి. అంతలో మబ్బులు చంద్రుడ్ని తమ చాటుకి సరసాలాటకి రమ్మంటూ లాక్కున్నాయి.

సరిగ్గా అదే సమయంలో హేమంత్ కూడా ఆమెను చూడడానికి ప్రయత్నించాడు. మబ్బుల చాటున దాగిన చందమామకి లాగా ఆమె ముఖాన్ని గాలికి రేగిన ముంగురులు దాచేయడంతో, ఆమె ముఖారవిందం దర్శన భాగ్యానికి నోచుకోకపోయినా ఎత్తయిన గుండెలు, బలమైన





కాళ్ళు, సన్నటి నడుము అతనికి సందర్శన భాగ్యాన్ని కలిగించాయి.

ఎవరో అంటుండగా విన్నాడు, చూడ చక్కని అందమంటే మౌనికదేనని.

అప్పట్నుంచి ఒకరికొకరికి ముఖారవింద దర్శనాలే కరువుగానీ మిగతా అన్నీ సుపరిచితాలే అన్నట్టుగా అనిపించింది.

ఎందుకో మౌనికకి, ఎప్పుడో పెళ్ళయినా ఆ వచ్చే మగాడు ఎలాంటి వాడో, ఎప్పుడొస్తాడో, ఎలా ఉంటాడో తన 'వెన్నెల రేయి శృంగారాన్ని' మల్లెల మత్తుని ఆఘ్రాణించే రసికత, భావుకత్వం, సున్నితత్వం ఉంటాయో ఉండవో...?'

ఈ లోపు ఒక అందమైన అనుభవాన్ని తనకు నచ్చిన మగాడితో కలిసి పంచుకుంటే ఎలా ఉంటుంది అన్న ఆలోచన కలిగింది. అది

## తెలుగు- తమిళ సినీ నటుల క్రికెట్

ఫిబ్రవరి 20న తెలుగు, తమిళ నటీనటుల క్రికెట్ జరుగబోతోంది! ఈ మ్యాచ్ నిర్వహణకు శ్రీకాంత్, విజయకాంత్‌లు పూనుకున్నారట. దుబాయ్‌లో జరుగుబోతున్న ఈ మ్యాచ్‌కి ప్రత్యేక అతిథులుగా తెలుగు నటుల తరపున చిరంజీవి, తమిళ నటుల తరపున శరత్‌కుమార్‌లు హాజరవుతున్నట్లు బోగట్టా!

తప్పేమోనని అనిపించింది ఒక్క క్షణం. ఆఁ...అయినా ఈ రోజుల్లో ఇరవై ఆరేళ్ళు వచ్చేదాకా అబ్బాయిలు మడి గట్టుకు కూర్చుంటున్నారా ఏంటీ? అనుభవం, ఎక్స్‌పీరియెన్స్... మొదటి రాత్రి ప్రిపరేషన్ పేరుతో అందరూ కాలు జారేవాళ్ళేగా. తను అలా చేయడం లేదు. ఒక తీపి జ్ఞాపకాన్ని కావాలనుకుంటోంది తను. అది భద్రంగా దాచుకుంటుంది తన గుండెల్లో. ఆ తర్వాత తను తన భర్తతోనే ఉంటుంది. అతనికే అంకితంగా. అందులో పెద్ద తప్పేం ఉంది అన్న ఆలోచన వెంటనే వచ్చింది ఆమెకి.

సరిగ్గా అదే క్షణం, అదే ఆలోచనలో ఉన్నాడు హేమంత్. పెళ్ళయ్యాక భార్యే తన సర్వస్వం. ఆమెకి ఇలాంటి భావుకత్వం, వెన్నెల రేయి లాంటివి తెలియనిదైతే తనకి ఈ అనుభవం మిగులుతుంది. అంతేగా... అన్నట్టు ఇందాకట్నించి మౌనిక తననే పరిశీలించటం గమనించి అనుకున్నాడతను... ఆమెకి ఇంట్రెస్ట్ ఉన్నట్టుంది తనంటే. మరి ఇంకెందు ఆలస్యం చేయాలి తను? ప్రొసీడైతే పోలా... అనుకున్నాడు హేమంత్.

వెంటనే యాక్షన్ తీసుకోవటం, దానికి మౌనిక నుంచి రియాక్షన్ రావటం కొన్ని క్షణాల్లోనే జరిగిపోయాయి.

ఆమెని ప్రేమగా దగ్గరకు తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకుంటూ అడిగాడు ఆమెని 'ఇష్టమేనా?' అని.

సమాధానంగా అతనిమెడ చుట్టూ తన చేతులు బిగించింది చిరునవ్వుతో. ఆమె నవ్వు చాలా మోహనంగా ఉంటుంది. రెండు గులాబీ రేకుల మధ్య నుంచి తెల్లటి పలు వరుస తళుక్కుమంటూండగా ఆ నవ్వు మిలమిలా మెరిసింది.


అది ఆ వెన్నెల రాత్రిలో మరీ సమ్మోహనంగా ఉంది. సరిగ్గా ఆ సమయంలో ప్రయోగించాడు మధనుడు తన చాతుర్యం. ఇంకేముంది? సంధించి వదిలిన బాణం సరిగ్గా ఎక్కడ గుచ్చుకోవాలో అక్కడే గుచ్చుకుంది.

నుదుటి మీద పెట్టిన అతని మొదటి ముద్దు అతని ప్రేమ వర్షంలో మొదటి చినుకయ్యింది.

అక్కడి నుంచి బుగ్గల మీదికి జారిన అతని పెదవుల ముద్రలు, మంద్రంగా సాగుతున్న తొలకరి జల్లు అయ్యింది.

పెదవుల మీద అతని పెదవులు తాకగానే తియ్యనిదేదో ఒళ్ళంతా పాకినట్లు అనిపించగా మత్తుగా సోలిపోతున్న సోగ కళ్ళని బలవంతంగా తెరిచి, అతన్ని ఇంకా దగ్గరకు లాక్కుంటూ చూడటానికి ప్రయత్నించిందామె. ఊహుఁ... ఆ మొదటి ముద్దు తాలూకు మత్తుకు కళ్ళు అరమోడ్పులు అవుతుండగా, సిగ్గు తన్నుకువచ్చి కళ్ళు మూసుకుందామె.

అతని నాలుక తన చిగుళ్ళ మీద మెల్లగా రాస్తూ ఉంటే, ఆ తీయని హాయికి ఆమె ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అయింది. ఆమె ప్రతిస్పందన, ప్రతీ స్పందనా అతన్ని ఇంకా



ఇంకా ఆవేశంగా కమ్ముకునేలా చేశాయి. పరవశంగా కళ్ళు మూసుకుందామె. ఇతన్ని ఇంకా ఇంకా హృదయానికి హత్తుకుంటూ అతనికి అనుగుణంగా స్పందిస్తూ పూర్తిగా సహకరిస్తూ...

అతని ఆవేశానికి ఆకాశమే హద్దయింది. దోబూచులాడుతున్న మబ్బు చాటు చంద్రుడు వాళ్ళ ముఖారవింద సందర్శనం కావటానికి మాత్రం సహకరించలేదు. అయినా ఇద్దరికీ పట్టింపు లేదు. అతని ఆవేశపు తుఫాను తాకిడి బాగా ఉధృతమయింది. ఆమె సుఖాల పరవశం స్వర్గలోకపు అ,చుల దాకా పయనిస్తుంది.

అతని ముద్దులు హద్దులు దాటి మెడ వంపులు ఎద లోయలలుగా నడుం వంపు సొంపుల అలా అలా సాగాయి. పాదాలకి పండిన గోరింట ఎరుపుల్ని కూడా తన పెదాలతో అభిషేకించేదాకా 'ఇక మా వంతు' అంటూ అతని చేతులు ఆయమె యవ్వన సామ్రాజ్య సొబగుల్ని మనసారా స్పృశిస్తూ తనివితీరా ఆస్వాదిస్తూ ఆమెను మొత్తంగా మత్తులో ముంచెత్తాడతను. పరవశపు లేత దనాన్ని ఆస్వాదిస్తున్న ఆమె కన్నులు వాడి పోలేదు. రెప్పలు తెర్చుకోవటానికి కూడా నిరాకరించాయి. అది అవసరం లేకుండానే ఆమె ఆహ్వానం తెలిసి విజృంభించాడతను. అతనికి తన సర్వస్వం అర్పించిందామె.

ఎందుకో అప్రయత్నంగా గుర్తొచ్చింది ఆమెకు అప్పుడు వెన్నెల రేయి, మరీ మరీ వెచ్చనిదానా రావే నా చెలి...' అన్నపాట. అదే ఫీలింగ్ సరిగ్గా అతనిలోనూ అప్పుడే కలిగింది. అప్పటికి మూడవ ఝాము గడుస్తోంది. మూడవసారి పూర్తి అయ్యింది.

* * *

"అమ్మాయ్! ఇదిగో ఈసారి నీ పుట్టినరోజు బహుమతి' అంటూ నానమ్మ శుభలేఖ తెచ్చి ఆమె చేతిలో పెట్టింది. ఏ స్నేహితురాలి పెళ్ళో, తను లేనపుడు ఎవరైనా ఇచ్చి వెళ్ళారేమో అనుకుంది. అనుకుంటూనే తీసి చదవగానే ఆశ్చర్యంతో ఆమె కళ్ళు పెద్దవయ్యాయి.

పెళ్ళికూతురు కళ్యాణి, పెళ్ళికొడుకు తుషార్. అంతకంటే పెద్ద షాక్ మరో పదహారు రోజుల తర్వాత అరేంజ్ చేసిన మొదటి రాత్రిలో అతడు ఆమెను ఆక్రమించుకుంటుంటే ఆమె అతని మీసకట్టుని ముద్దాడుతున్నప్పుడు ఆమె చేతికి తగిలిన అతని మీసకట్టుకి ఎడమవైపు కాస్త కిందగా వున్న పుట్టుమచ్చను చూసి షాక్ తిన్నది. అయితే అది ఆనందంతో కూడిన షాక్. సరిగ్గా అదే సమయానికి ఆమెను పెదాల నుంచి ముద్దు పెట్టుకుంటూ, ఆమె గుండెల మీదకి జారినపుడు ఆమె ఎడమవైపు గుండెల మీద పుట్టుమచ్చని అతను చూసినప్పుడు కలిగిందో విభ్రమం. ఆ క్షణం ఇద్దరికీ మనసుల్లో కలిసిన ఫీలింగ్ ఒక్కటే.

'ఇలాంటి మచ్చ ఎక్కడో... ఎక్కడో ఏంటి... మౌనికకి ఉంది కదా' అని అతను.

'ఇలాగే సరిగ్గా ఇదే ప్రదేశంలో హేమంత్‌కి ఉంది కదా' అని ఆమె మనసులో అనుకు న్నారు.

ఇద్దరి మనసులోనూ తమ తమ వెన్నెల రేయి అనుభవం గుర్తొచ్చింది. కానీ ఇద్దరికీ ఇద్దరు చెప్పుకోలేదు.

ఇంతకీ ఆ ఇద్దరూ మౌనికా కళ్యాణి, హేమంత్ తుషార్‌లు. వాళ్ళిద్దరికీ ఒకరి మీద ఒకరికి ఆసక్తి ఉందన్న విషయం గమనించి వాళ్ళ నానమ్మే పెళ్ళికి ఏర్పాట్లు చేసింది. అదీ పెళ్ళయ్యేదాకా ఇద్దరికీ ఒకరికొకరు తెలియ కుండా చూసుకోకుండా కొత్త పద్ధతిలో పెళ్ళి జరిపించింది. అందుకే కనీసం పెళ్ళిచూపులు ఊడా ఏర్పాటు చేయించలేదన్న విషయాలు వాళ్ళ నానమ్మ ఎప్పుడూ వాళ్ళకి చెప్పలేదు. కనీసం మొదటి రాత్రికి ముందు కూడా.

ఆ విషయాలు ఆ తర్వాతగానీ తెలీలేదు మౌనికా కళ్యాణికి, ఆమె భర్త హేమంత్ తుషార్‌కి. ☆

## మెదడుకు మేత

**మీ** జి.కె. పవర్ ఎంత ఉందో పరీక్షించి చూసుకోండి. ఈ క్రింద ఇచ్చిన ఐదు ప్రశ్నలకు సమాధానాలు క్రింది కూపన్‌లో వ్రాసి **'మెదడుకు మేత', ఎడిటర్, ప్రియదత్త, ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్, 103/1, లజ్ చర్చిరోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004** చిరునామాకు ఈ పత్రిక విడుదలైన వారం రోజుల్లోగా అందేలా పంపండి.

మా వద్ద గల కీ సొల్యూషన్స్‌తో సరిపడే ఆల్ కరెక్ట్‌గా రాసిన ఐదుగురు విజేతలకు ఒక్కొక్కరికి మూడు నెలల పాటు ప్రియదత్త వారపత్రికను పోస్టు ద్వారా ఉచితంగా పంపిస్తాము. విజేతలు ఐదుగురికన్నా ఎక్కువ మంది ఉంటే, లాటరీ పద్ధతిన ఎంపిక చేయడం జరుగుతుంది.

మీ సమాధానాలు క్రింద ఇచ్చిన కూపన్‌లో మాత్రమే పూర్తి చేసి, మీ చిరునామా వివరాలు నింపి, కవరులో పెట్టి మాకు పంపించాలి.

**1. అక్బర్ ఆస్థానంలోని 'కవిప్రియ' ఎవరు?**

**2. విశ్వకర్మ కుబేరునికి నిర్మించి ఇచ్చిన నగరం ఏది?**

**3. రవీంద్ర కవీంద్రునిచే 'దేశనాయక్' బిరుదు అందుకున్న మహనీయుడెవరు?**

**4. ప్రముఖ హిందీ నటుడు రాజ్‌కుమార్ అసలు పేరు ఏమిటి?**

**5. మహావీరుని (జైన మహాముని)కి గల మరో పేరు ఏమిటి?**

– ఎడిటర్

### మెదడుకు మేత - 1 కూపన్

**సమాధానాలు**

1. ..................................................
2. ..................................................
3. ..................................................
4. ..................................................
5. ..................................................

పేరు : ..................................................

చిరునామా : ..................................................

..................................................

.................................................. పిన్‌కోడ్ : ....................